సంపుటి : 9
సంచిక : 329
శుక్రవారం
21 ఆగస్టు 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

విశ్వంవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE

Contact For Ads:
7579339999

మూడు రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా

బుల్లెట్ ట్రైన్ కారిడార్

- సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదన
- అమరావతి, బెంగళూరు, చెన్నైలను కుప్పం మీదుగా అనుసంధానం
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- విభజన సమస్యలను త్వరగా తేల్చాలని కేంద్రానికి విజ్ఞప్తి
- దక్షిణ మండల మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు

చెన్నై, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : దక్షిణ భారతదేశంలోని మూడు కీలక రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. మూడు రాష్ట్రాల రాజధానులు, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలైన అమరావతి, బెంగళూరు, చెన్నైలను అనుసంధానించే ఈ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి మిగతా .. 2లో..

స్థానిక పోరుకు

జనసేన సై..



- ఆ వ్యూహం గత ఎన్నికలకే పరిమితమన్న పవన్ కల్యాణ్
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని జనసేనకు పవన్ పిలుపు
- విధివిధానాల రూపకల్పనకు ఎమ్మెల్యేలు, సీనియర్లతో ప్రత్యేక కమిటీ
- సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా స్థానికాల్లో మెరుగైన స్థాయిలో పోటీ
- గత ప్రభుత్వ హయాంలో పోరాడిన శ్రేణుల స్ఫూర్తిని గౌరవిస్తామని హామీ
- కొన్నిచోట్ల కూటమి ధర్మం పాటించడం లేదని ఎమ్మెల్యేల ప్రస్తావన

అమరావతి, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తమవుతోంది. ఈ ఎన్నికలే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు. సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించిన వ్యూహానికి భిన్నంగా, క్షేత్రస్థాయి బలాబలాకు అనుగుణంగా ఈ ఎన్నికల్లో జనసేన ప్రభావశీలమైన పోటీ ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన విధివిధానాల రూపకల్పనకు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం శాసనసభ ప్రాంగణంలోని తన కార్యాలయంలో జరిగిన జనసేన శాసనసభ పక్ష సమావేశంలో ఆయన పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో ఎన్నో దాడులు, బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనా ధైర్యంగా నిలబడిన జనసైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తిని ఎప్పటికీ విస్మరించబోమని అన్నారు. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ఈ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. "నామినేషన్ వేయలేని పరిస్థితులు సృష్టించినా, అప్పటి పాలకులను ఎదిరించి పోటీలో నిలిచిన మన శ్రేణుల త్యాగం విలువైనది. వారి స్ఫూర్తికి తగిన గౌరవం దక్కేలా ఈసారి జనసేన నిలబడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, అప్పటి దాష్టీక పాలనను అంతం చేయాలనే లక్ష్యంతోనే జనసేన కేవలం 21 స్థానాలకు పరిమితమై పోటీ చేసిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే పరిమితమని, స్థానిక ఎన్నికల్లో ప్రాంతాలవారీగా రాజకీయ, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు మిగతా .. 2లో..

ఏతం నూకరాజు కుమార్తె సౌజన్య

మృతదేహం లభ్యం

రాజమహేంద్రవరం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ఇటీవల గోదావరిలో దూకిన ఏతం నూకరాజు కుమార్తె సౌజన్య మృతదేహం లభ్యమైంది. రావులపాలెం మండలం కొమరాజులంక వద్ద మృతదేహాన్ని గుర్తించారు. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి దిగువన 35 కిలోమీటర్ల దూరం మృతదేహం కొట్టుకుని వచ్చింది. ఇప్పటికే నూకరాజు మృతదేహం లభించగా, ఆయన భార్య మీనా మృతదేహం కోసం గాలిస్తున్నారు. కాకినాడకు చెందిన రెస్క్యూ టీమ్ సభ్యులు సాధిక్ ఖాన్ వేధింపులు తాళలేక పంచాయతీరాజ్ శాఖ ఏతం నూకరాజు కుటుంబం గోదావరిలోకి దూకిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మనవడు కార్తికేయ నదిలో ఈదుకుంటూ ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ కేసులో నిందితుడు సాధిక్ ఖాన్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

శాసనమండలిలో 5 కీలక బిల్లులు

ప్రవేశపెట్టిన మంత్రి లోకేశ్

విద్యా, గ్రంథాలయ, నైపుణ్య రంగాలకు సంబంధించిన బిల్లులు ఆమోదం పొందిన వాటిలో ప్రైవేటు స్కిల్ వర్సిటీల బిల్లు కూడా ఉంది

అమరావతి, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది. నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026, ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్ లో రిజర్వేషన్) సవరణ మిగతా .. 2లో..

గ్రూప్-1పై విచారణకు మేము రెడీ..

డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

- చంద్రబాబుకు జగన్ సవాల్
- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ పాయింటింగ్‌తో జరిగాయని వెల్లడి
- పైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- పారదర్శకంగా మూల్యాంకనం జరిగిందని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

తాడేపల్లి, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రూప్-1 వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ (గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన మిగతా .. 2లో..

సజ్జలపై రూ.10 కోట్లకు

పరువునష్టం దావా వేసిన సంగం డెయిరీ

టీటీడీకి నెయ్యి సరఫరాపై తప్పుడు ఆరోపణలు చేశారని ఆక్షేపణ
సజ్జలతో పాటు ఎమ్మెల్సీ మాధవరావు, సాక్షి టీవీపైనా కేసు
గుంటూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన డెయిరీ ఎండీ

గుంటూరు, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ప్రముఖ పాల ఉత్పత్తి సంస్థ సంగం డెయిరీ రూ. 10 కోట్ల సివిల్ పరువునష్టం దావా వేసింది. తమ సంస్థ మిగతా .. 2లో..

మార్గదర్శి కేసులో ఉండవల్లి అరుణ్ కుమార్

పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

డీపాజిట్లరకు రూ.2,500 కోట్లు చెల్లించామని తెలిపిన మార్గదర్శి
ఇది వ్యక్తిగత వివాదంలా ఉంది, ప్రజా ప్రయోజనం లేదన్న ధర్మాసనం
తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థించడంతో మార్గదర్శిపై క్రిమినల్ కేసులు ముగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ఈనాడు గ్రూప్‌నకు చెందిన మార్గదర్శి ఫైనాన్షియర్స్ కేసులో ఆ సంస్థకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మిగతా .. 2లో..

'వందేమాతరాన్ని విడగొట్టి..

దేశ విభజనకు పునాది వేసి'

కాంగ్రెస్‌పై అమిత్ షా ధ్వజం

ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : జాతీయ గేయం 'వందేమాతరం'ను పూర్తిగా ఆలపించే విషయంలో భాజపా-కాంగ్రెస్ మధ్య మొదలైన వివాదం మరింత ముదురుతోంది. ఈ గేయాన్ని పూర్తిగా పాడబోమంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనపై భాజపా నేతలు మండిపడుతున్నారు. తాజాగా మిగతా .. 2లో..

మత్స్యకారుల గల్లంతుపై

సీఎం చంద్రబాబు సీరియస్

ఎస్‌పోపీ అమలు చేయాలని ఆదేశం

అమరావతి, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారుల గల్లంతు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధానం అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై గురువారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు పలు కీలక ప్రశ్నలను అధికారులపై సంధించారు. "బోటులో ట్రాన్స్‌పాండర్ ఏమైంది? ఆ బోటు ఒక్కటే ఎందుకు వేటకు వెళ్లింది? గల్లంతైనట్లు సమాచారం ఎప్పుడు అందింది? గాలింపు చర్యలు ఎప్పుడు మిగతా .. 2లో..

సోనియా గాంధీ ఆత్మకథ..

రాహుల్ భావోద్వేగ పోస్ట్

ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవిత ప్రయాణంపై 'లెటర్స్ టు మదర్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. తన మాతృమూర్తి జీవిత కథ పుస్తక రూపంలో రానున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. "అమ్మా.. నిన్ను నాన్నను కలిసి వివరిసారి చూసి 35 ఏళ్లకు పైగా దాటింది. నాన్న వెళ్లిపోయినప్పటి నుంచి ప్రతి సవాల్‌ను నువ్వు ఎంతో ధైర్యం, గౌరవంతో ఎదుర్కొన్నావు. నువ్వు ఎదుర్కొన్న కష్టాలు ఏంటో ప్రియాంకకు, నాకు మాత్రమే తెలుసు" అని రాహుల్ ఎక్స్‌లో భావోద్వేగపూరితంగా రాసుకొచ్చారు. తన తల్లి ఆత్మకథను లక్షల మంది చదవబోతున్నందుకు గర్వంగా ఉందన్నారు. వ్యక్తిగా జీవితాన్ని ఎవ్వుడూ బహిరంగంగా చెప్పేందుకు ఇష్టపడని ఆమెకు.. ప్రపంచంతో పంచుకోవడం ఎంత కష్టమో తనకు తెలుసున్నారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా "పాపా ఇప్పుడు తన అందమైన సోనియాను చూసి గర్వంగా నవ్వుతూ ఉండొచ్చు" అని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక పోరుకు జనసేన సై..

ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, తమ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో జనసేన బలాబలాను అంచనా వేయాలని ఆదేశించారు. పోటీకి అనువైన స్థానాలను గుర్తించి, పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల కార్యాచరణ, వివిధవిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది సభ్యులతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కొందరు ఎమ్మెల్యేలు, కొన్ని నియోజకవర్గాల్లో మిత్రపక్షాల నేతల వైఖరి వల్ల శ్రేణుల్లో అసహనం వ్యక్తమవుతోందని, కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, ఈ అంశాలు తన దృష్టిలో ఉన్నాయని, పార్టీ శ్రేణుల మనోభావాలను తప్పక గౌరవిస్తామని హామీ ఇచ్చారు. వారికి రాజకీయంగా అండగా నిలుస్తూ, మెరుగైన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సుదీర్ఘ సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఏపీ గ్రీన్ కార్పొరేషన్ల చైర్మన్ నాగబాబు, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్ సహా పలువురు జనసేన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్..

సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు నగరాలు ఇప్పటికే పారిశ్రామికంగా, సాంకేతికంగా గణనీయమైన అభివృద్ధి సాధించాయని, వాటి మధ్య హై-స్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేస్తే రవాణా వ్యవస్థ బలోపేతమై ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, ఇది దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమావేశంలో, దేవాలయాల ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చంద్రబాబు మరో ముఖ్యమైన సూచన చేశారు. దక్షిణాదిలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం వంటి వాటిని.. ఉత్తర భారతదేశంలోని వారణాసి, అయోధ్య, చార్‌ధామ్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది దేశ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను 30-35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలన్న జాతీయ లక్ష్యంలో దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా 31 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్లు, తమిళనాడు 2.6 ట్రిలియన్ డాలర్లు, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగే లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని, తద్వారా దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ఆయన వివరించారు. ఈ లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.

శాసనమండలిలో 5 కీలక బిల్లులు

బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు వైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు వైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొనని అంశాన్ని, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హోల్డ్‌లాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దుర్మార్గ బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

పరువునష్టం దావా వేసిన సంగం డెయిరీ

ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆయన అసత్య ఆరోపణలు చేశారని పేర్కొంటూ గుంటూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రైతుల నుంచి పాలు సేకరించకుండానే సంగం డెయిరీ తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా చేస్తోందని ఇటీవల సజ్జల ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను సంగం డెయిరీ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లోని రైతుల నుంచి ఆవు పాలను సేకరించి, అత్యంత నాణ్యమైన నెయ్యిని టీటీడీకి అందిస్తున్నామని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, సంగం డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) గోపాలకృష్ణన్ గుంటూరు కోర్టును ఆశ్రయించారు. సజ్జల చేసిన వ్యాఖ్యలు సంస్థ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే కాకుండా, టీటీడీకి సరఫరా చేసే నెయ్యి విషయంలో భక్తుల మనోభావాలను కూడా గాయపరిచాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌లో సజ్జలతో పాటు, ఇదే తరహా ఆరోపణలు చేసిన వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు, ఈ వ్యాఖ్యలను ప్రసారం చేసిన సాక్షి టీవీ, ఇతర సోషల్ మీడియా వేదికలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సంస్థ ప్రతిష్ఠను కాపాడుకునేందుకే న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు సంగం డెయిరీ యాజమాన్యం వెల్లడించింది.

మార్గదర్శి కేసులో ఉండవల్లి అరుణ్ కుమార్

పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఈ కేసులో ప్రజా ప్రయోజనం ఏమీ కనిపించడం లేదని, ఇది వ్యక్తిగత వివాదంలా ఉందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

విచారణలో వాదనలు, కోర్టు వ్యాఖ్యలు

గురువారం ఈ పిటిషన్‌పై తుది విచారణ సందర్భంగా మార్గదర్శి తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, నాగముత్తు వాదనలు వినిపించారు. డిపాజిటర్లకు ఇప్పటివరకు రూ.2,500 కోట్లు చెల్లించామని, క్లెయిమ్ చేయని రూ.5.23 కోట్లను ఎస్క్రో అకౌంట్‌లో ఉంచామని వారు కోర్టుకు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే పబ్లిక్ నోటీసు జారీ చేసి, సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేశామని వివరించారు. ఈ సమయంలో ధర్మాసనం పిటిషనర్ ఉండవల్లి అరుణ్ కుమార్‌ను ఉద్దేశించి పలు కీలక ప్రశ్నలు సంధించింది. "ఈ పిటిషన్ వేసి, పోరాటానికి మీరెవరు?" అని ప్రశ్నించింది. "ఈ కేసు వివరాలు పరిశీలిస్తే ఇది పూర్తిగా వ్యక్తిగత వివాదంలా కనిపిస్తోంది. ఇందులో ఎలాంటి ప్రజా ప్రయోజనం మాకు కనిపించడం లేదు. మీరు వాదించే కొద్ది మీపైనే అనుమానాలు పెరుగుతున్నాయి" అని జస్టిస్ సుందరేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనం ఉండవల్లి పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

కేసు నేపథ్యం, తాజా పరిణామాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 2008లో మార్గదర్శి ఫైనాన్షియర్స్ సంస్థ ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి డిపాజిట్లు సేకరించిందనే ఆరోపణలతో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, 2025 ఆగస్టులో ఆ క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేసింది. డిపాజిటర్లకు డబ్బులు తిరిగి చెల్లించడం, సంస్థ ఛైర్మన్ రామోజీ రావు మరణం వంటి పరిణామాల నేపథ్యంలో కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఉండవల్లి అరుణ్ కుమార్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో తెలంగాణ హైకోర్టు తీర్పునకు ఆమోదం లభించినట్లయింది. దీంతో మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై దశాబ్దాలుగా నడుస్తున్న క్రిమినల్ కేసులకు పూర్తిగా ముగింపు పలికినట్లయింది.

'వందేమాతరాన్ని విడగొట్టి..

దేశ విభజనకు పునాది వేసి'

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ పార్టీ అవమానిస్తోందని దుయ్యబట్టారు. వారి బుజ్జగింపు రాజకీయ విధానాలకు ఇది నిదర్శనమని విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ నిన్న అసాధారణమైన, దేశ వ్యతిరేక నిర్ణయం తీసుకుంది. వందేమాతరం రెండు చరణాలే పాడుతామని తెలిపింది. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ నేనో విషయం గుర్తుచేయాలనుకుంటున్నా..! 1937లో ముస్లింలను బుజ్జగించడం కోసం.. వందేమాతర గీయాన్ని రెండుగా విడగొట్టి దేశ విభజనకు పునాది వేసింది. నాటి నుంచే ద్విజాతి సిద్ధాంతం బలపడి.. చివరకు దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఉద్భవించింది" అని అమిత్ షా వెల్లడించారు. "కాంగ్రెస్ చేసిన ఆ చారిత్రక తప్పిదాన్ని ఇప్పుడు మోదీ సర్కార్ సరిదిద్దింది. వందేమాతర గీయాన్ని పూర్తిగా ఆలపించడం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. అంతేకాదు.. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఈ గీయాన్ని పూర్తిగా పాడాలన్న మా నిర్ణయం చట్టబద్ధం కూడా..! కానీ, కాంగ్రెస్ దాన్ని విస్మరించింది. ఈ విషయంలో ఆ పార్టీ వైఖరి.. వారి అతివాద బుజ్జగింపు రాజకీయ విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారు.. వందేమాతర గీయ రచయితతో పాటు.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎంతోమంది అమరవీరులను అవమానిస్తున్నారు" అని కేంద్రమంత్రి ధ్వజమెత్తారు. "ఒకసారి వందేమాతరాన్ని రెండుగా విడగొట్టినందుకు ఎంత తీవ్రమైన పర్యవసానాలు ఎదుర్కొన్నామో మనందరికీ తెలుసు. ఇప్పుడు మరోసారి ఆ తప్పు జరగకుండా చూద్దాం. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని యావత్ దేశం ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. బుజ్జగింపు రాజకీయాలు ఇక పనిచేయవు అని మనమంతా చాటిచెప్పాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో 'వందేమాతరం' గీయంపై కాంగ్రెస్ తమ దృఢ వైఖరిని ప్రకటించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యోద్యమ సమయంలో 1937లో తమ పార్టీ తీర్మానానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, వందేమాతర గీయం తొలి రెండు చరణాలను మాత్రమే పాడుతామని స్పష్టం చేసింది.

సీఎం చంద్రబాబు సీరియస్

ప్రారంభించారు?" అంటూ లోతుగా ఆరా తీశారు. కేవలం ఘటన జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీన అల్పపీడనం ఏర్పడిన 48 గంటల్లోపే తీరం నుంచి ఏడుగురు మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. సాధారణంగా 10 రోజుల్లో తిరిగి రావాల్సి ఉండగా, గడువు దాటినా వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దీంతో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గల్లంతైన బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, వెయ్యి లీటర్ల డీజిల్ ఉన్నాయని, ప్రాథమిక సమాచారం ప్రకారం బోటు విశాఖ లేదా పారాదీప్ వైపు వెళ్లి ఉండవచ్చని జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక లోపాలు, భద్రతా వైఫల్యాలపై దృష్టి సారించాలని సూచించారు.

గల్లంతైన మత్స్యకారుల వివరాలు: కోపనాతి రామకృష్ణ (కొమగిరిపట్నం), సంఘాని తాతారావు (బలసుతిప్ప), పాలెపు శాంతారావు (ఓడలరేవు), ఏసుదాస్ (అడగట్లపాలెం), కొల్లాటి శ్రీనివాస్ (ఓడలరేవు), కాటాది సతీశ్ (పశువులంక), కర్రి రాముడు (నక్క రామేశ్వరం). వీరి ఆచూకీ కోసం అధికారులు అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు.

రాహుల్ భావోద్వేగ పోస్ట్

రాహుల్ పేర్కొన్నారు. సోనియా తన జీవిత ప్రయాణంపై రాసిన ఆత్మకథను నాఫ్ ప్రచురణ సంస్థ నవంబరు 10న హార్డ్‌కవర్, ఈ-బుక్ రూపంలో విడుదల చేయనుంది. దీని ఆడియో ఎడిషన్‌ను పెంగ్విన్ రాండమ్ హౌస్ అందుబాటులోకి తీసుకురానుంది. తొలి ముద్రణలో లక్ష కాపీలను ముద్రించనున్నట్లు ప్రచురణకర్త తెలిపారు. మరోవైపు తన జీవితంలో జరిగిన కీలక ఘట్టాలు, విషయాలను పుస్తకంలో పంచుకున్నట్లు సోనియా తెలిపారు. ఇందులో రాజీవ్ గాంధీతో ప్రేమ, పెళ్లి వంటి విషయాలను పేర్కొన్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లోకి రావడం, అందుకు దారితీసిన పరిస్థితులను పంచుకున్నట్లు ఆమె వివరించారు. తన కుటుంబం గురించే ఎక్కువగా ప్రస్తావించినట్లు తెలిపారు.

అది నిర్లక్ష్యం కాదు, దురదృష్టకరం

యువతి మృతిపై లింగమనేని సంజూష్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని ఇనార్బిట్ మాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై జనసేన రాజ్యసభ ఎంపీ లింగమనేని రమేశ్ కుమారుడు సంజూష్ స్పందించాడు. ఈ ఘటన తన నిర్లక్ష్యం వల్ల జరగలేదని, ఇది కేవలం దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదమని పేర్కొన్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగా వ్యవహరించి, గాయపడిన యువతి భారతిని తానే స్వయంగా ఆసుపత్రికి తరలించానని తెలిపాడు. ఆ తర్వాత నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ప్రమాద వివరాలను పోలీసులకు తెలియజేశానని వివరించాడు. ఆగస్టు 16న మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇనార్బిట్ మాల్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న భారతి (26) అనే యువతిని సంజూష్ నడుపుతున్న ఆస్టన్ మార్టిన్ కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించింది. భారతి ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తోంది. సంజూష్ కారును వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తమ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు సంజూష్‌పై కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1) కింద నిర్లక్ష్యంగా వాహనం నడిపి మరణానికి కారణమైనందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నేరం బెయిలబుల్ కావడంతో పోలీసులు అతడికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే ఐదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. పోలీసుల దర్యాప్తునకు తాను పూర్తిగా సహకరిస్తానని సంజూష్ స్పష్టం చేశాడు. ప్రమాదం తర్వాత పోలీసులు తనకు బ్రీత్ అనలైజర్, యూరిన్, బ్లడ్ టెస్టులు నిర్వహించారని, ఈ మూడింటిలోనూ నెగెటివ్ రిపోర్ట్ వచ్చిందని వెల్లడించాడు. బాధిత యువతి భారతి కుటుంబానికి తన వంతు సహాయం అందిస్తానని సంజూష్ పేర్కొన్నాడు. సంజూష్ తండ్రి లింగమనేని రమేశ్ ఇటీవలే ఆంధ్రప్రదేశ్ నుంచి జనసేన పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే.

సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం..

నన్ను బాధ్యురాలిని చేయొద్దు : కొండా సురేఖ

హైదరాబాద్, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీసీసీ) ఇచ్చిన షోకాజ్ నోటీసులపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో డీసీసీ విచారణ కోరిన విషయం తెలిసిందే. దీంతో కొండా సురేఖ స్పందిస్తూ క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చారు. ఈ మేరకు కమిటీ ఛైర్మన్ మల్లు రవికి లేఖ రాశారు. "నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలు. సుస్మిత వ్యాఖ్యల వ్యవహారంలో నా ప్రమేయం లేదని గుర్తించాలి. సుస్మిత వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం సరికాదు. నాకు సంబంధం లేని అంశంలో నా వివరణ కోరడం సముచితం కాదు. కాంగ్రెస్ నాయకత్వం, పార్టీ నియమావళిపై నాకు గౌరవముంది. షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలి"అని కొండా సురేఖ పేర్కొన్నారు.

ట్రంప్‌ది 'ఆర్థిక ఉగ్రవాదం'.. ఓటమి తప్పదు : ఇరాన్

ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశంపై ఆర్థిక యుద్ధం ప్రకటించడాన్ని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. భారీగా అప్పులు, వివరీతంగా పెరుగుతున్న వడ్డీ భర్చుల వంటి స్వీయ సంక్షోభాల నుంచి దృష్టి మళ్లించే చర్యగా దీనిని పేర్కొంది. విఫలమైన విధానాలను కొనసాగించడం వల్ల ముస్ముందు కూడా ఓటమిని, ఇరాన్ ప్రజల శక్తుత్వాన్ని మూటగట్టుకోవడం తప్ప ఏమీ సాధించలేరని తెలిపింది. అమెరికా 'ఆర్థిక ఉగ్రవాదం'.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, సార్వభౌమాధికారానికి ముప్పు కలిగిస్తుందని ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అమెరికా అప్పులు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయని సూచించే మీడియా నివేదికలను ఆయన ప్రస్తావించారు. ఆర్థిక క్రమశిక్షణను పునరుద్ధరిస్తానని అధ్యక్షుడు ట్రంప్ హామీ ఇచ్చినప్పటికీ.. ఆయన అనుసరించిన అనేక విధానాలు రుణ భారాన్ని మరింత పెంచాయని అవి పేర్కొన్నాయి. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఇరాన్‌కు సాయం చేసే దేశాలు ఆర్థికంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇరాన్ ముప్పును ఎదుర్కోవడానికి, దాన్ని ఏకాకిని చేసి, ఓడించడానికి మిత్రదేశాలన్నీ తమతో కలిసి నిలబడాలని పిలుపునిచ్చారు. ఆ దేశం ఎప్పటికీ అణ్వాయుధం కలిగి ఉండకూడదని 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ పెట్టారు.

కెన్యాలో ఘోర ప్రమాదం

హెలికాప్టర్ కూలి ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్ సహా ఏడుగురు మృతి!

ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : కెన్యాలో ప్రముఖులతో వెళ్తున్న ఒక హెలికాప్టర్ హఠాత్తుగా కూలిపోయిన ఘోర ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు అమెరికన్లు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా ధ్రువీకరించారు. ఉత్తర కెన్యాలోని శాంబురు కౌంటీ ప్రాంతంలో ఈ విషాదం చోటుచేసుకుంది. విహారయాత్రలో భాగంగా వీఐపీల బృందం హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుండగా, ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి నేలకూలింది. ఈ దుర్ఘటనలో ఈక్వెడార్ జాతీయ ఇంటెలిజెన్స్ చీఫ్ మైఖెల్ సైన్స్ కౌంటగీ, ఆయన భార్య మరణించారు. వీరితో పాటు ప్రముఖ స్పానిష్ టెలివిజన్ ఛానెల్ 'టెలిముండో' ఉన్నతాధికారి జోస్ సువారెజ్ కూడా ప్రయాణిస్తూ మృతి చెందినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం కొండలతో కూడుకుని ఉండటంతో సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకోవడం, ఆపై సహాయక చర్యలు చేపట్టడం రెస్క్యూ సిబ్బందికి తీవ్ర సవాలుగా మారింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

ఎడిటర్ వాయిస్

పాపం జెన్ జీ... విజయసాయి సంచలన కామెంట్స్!

తన లాంటి వారు అంతా జెన్ జీ తరానికి గొంతుకగా ఉండాలని అనుకుంటున్నట్లుగా విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ఒక ట్వీట్ లో పేర్కొనడం విశేషం.

జెన్ జీ...ఇపుడు ఎవరి మధ్య అయినా ఇదే రకమైన చర్చ సాగుతోంది. జెన్ జీ ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఉద్యమించిన తీరు కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్ ని సాధించుకున్న విధానంతో ఒక్కసారిగా వారి గురించి చర్చ అంతటా మొదలైంది. జెన్ జీ బలం ఏంటో దేశం మొదటి సారి చూసింది. వారి గురించి ఆర్ఎస్ఎస్ వంటి కుడి భావజాలం కలిగిన సంస్థలు అలాగే ఎడమ భావజాలాన్ని నమ్మే వామపక్షాలు తటస్థ సిద్ధాంతాలను కలిగిన వారు ఇలా అంతా కూడా మద్దతుగా నిలుస్తున్నారు. జెన్ జీ తరం ఆవేదనను గుర్తించాల్సిన అవసరం ఉందని అంతా అంటున్నారు. ఇపుడు తాజాగా మాజీ ఎంపీ మాజీ వైసీపీ నేత విజయసాయిరెడ్డి ఈ జాబితాలో చేరిపోయారు. ఆయన జెన్ జీ ఆందోళనకు తన మద్దతు పూర్తిగా ప్రకటించారు.

వారి గొంతుకగా : తన లాంటి వారు అంతా జెన్ జీ తరానికి గొంతుకగా ఉండాలని అనుకుంటున్నట్లుగా విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ఒక ట్వీట్ లో పేర్కొనడం విశేషం. జెన్ జీ పట్ల అంతా సానుభూతి చూపించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వారికి భద్రత కలిగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కానీ లేవని, అలాగే సరైన పర్యావరణం లేని సమాజంలో వారు జీవిస్తున్నారని గుర్తు చేశారు. బలహీనమైన కుటుంబ వ్యవస్థలో వారు బతుకుతున్నారని అన్నారు. ఏ రకమైన వనరులు చూసిన అవి ప్రకృతి పరమైనవి అయినా కూడా ప్రస్తుతం కొరతగా ఉన్నాయని మరి ఈ కాలంలో జన్మించిన జెన్ జీ ఏమి పొందుతున్నారు అన్నది కూడా అంతా ఆలోచించాలని ఆయన అన్నారు.

ఆశలకు ఆలంబనగా : జెన్ జీ తరానికి ఆశలు ఎన్నో ఉంటాయని వాటికి ఆలంబనగా పాలకులు ఉండాలని ఆయన కోరుకున్నారు. అలాగే వారికి దక్కని అవకాశాల మీద కూడా ఆందోళన ఉంటుందని దానిని సానుభూతి చూపిన వారు మాత్రమే అర్థం చేసుకోగలరని విజయసాయిరెడ్డి అన్నారు. జెన్ జీ ఆలోచనలను ఆవేశాన్ని వారి భావజాలాన్ని అంతా శ్రద్ధ పెట్టి వినాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టంగా చెప్పారు. మొత్తానికి చూస్తే విజయసాయిరెడ్డి జెన్ జీ తరం గురించి ఎవరూ ఆలోచించని విషయాలను అలాగే ఎవరూ స్పృశించని అంశాలను తెర మీదకు తెచ్చారు. విజయసాయిరెడ్డి ఆలోచించిన కోణంలో కనుక అంతా చూస్తే అయ్యో పాపం జెన్ జీ తరం కదా అనిపించక మానదు.

వారికి ఏమిస్తున్నాం : అవును, ప్రస్తుతం పెద్ద తరం కానీ మధ్య తరం కానీ యువ తరానికి ఏమిస్తోంది అన్న ప్రశ్న ప్రతీ వారూ వేసుకోవాల్సి ఉంది. వారికి సరైన ప్రకృతి వనరులను మిగిలించామా అంటే అది కూడా లేదు, అలాగే వారిక్ ధీమాను పెంచే ఉపాధిని సిద్ధం చేసి ఉంచామా అంటే అది కూడా లేదు, వారికి గట్టి మానవ సంబంధాల అనుభూతిని కూడా తెలియ చేయలేని నిస్సహాయ సమాజంలో ఉంచామని సామాజిక వేత్తలు కూడా అంటున్నారు. అలాంటపుడు తమ బతుకు గురించి, తమ భద్రత గురించి, తమ జీవితాల గురించి తమ రేపటి తరం గురించి ఆలోచించుకునే స్వేచ్ఛ కానీ హక్కు కానీ జెన్ జీ తరానికి ఉంటాయి కదా అని అంటున్నారు. అది కచ్చితంగా ఉంటుంది అని కూడా సమర్థిస్తూ చాలా మంది జెన్ జీ తరం పట్ల సానుభూతి తెలియచేస్తున్నారు.

విజయసాయిరెడ్డి కూడా తాను జెన్ జీకి గట్టి మద్దతుదారుడిని అని చాటి చెప్పారు. రానున్న రోజులల్లో ఆయన ఈ యువతతో కలసి ఎలా పనిచేస్తారో చూడాల్సి ఉంది.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

క్రైమ్ వాయిస్

ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి మృతి..

టీచర్ కొట్టడంతోనే అంటూ బంధువుల ఆందోళన

విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ : విశాఖలో విషాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి ప్రణయ్ తేజ (6) మృతిచెందాడు. వన్‌టౌన్ పరిధిలోని లిటిల్ గార్డెన్ పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. గురువారం ఉదయం స్కూల్‌కి వచ్చిన విద్యార్థి హోంవర్క్ చేయలేదని ఉపాధ్యాయురాలు మందలించారు. ఈ క్రమంలో చెంపపై కొట్టారు. కాసేపటికి విద్యార్థి స్పృహ తప్పి పడిపోయాడు. అనంతరం ఆస్పత్రికి తరలించగా ప్రణయ్ తేజ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ప్రణయ్ తేజ తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంవర్క్ చేయడం లేదన్న కారణంతో ఉపాధ్యాయురాలు కొట్టడంతోనే మృతిచెందాడని ఆరోపిస్తున్నారు. కేజీహెచ్ వద్ద వారంతా ఆందోళనకు దిగారు. విద్యార్థిని కొట్టిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో ఉన్నాయని వారు చెప్పారు. విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతపై పర్యవేక్షణ పెంచాలని ఆందోళన చేపట్టారు.

బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు: మంత్రి నారా లోకేశ్

లిటిల్ గార్డెన్ ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ ఘటన బాధాకరమని.. మృతిచెందిన విద్యార్థి తల్లిదండ్రులకు కలిగిన నష్టం ఎవరూ పూడ్చలేనిదన్నారు. బాధ్యులు, సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు.

'డిజిటల్ అరెస్టు' వలలో రిటైర్డ్ ఐటీ అధికారి

ముంబయి, విశ్వం వాయిస్ న్యూస్ : ఆదాయపు పన్ను శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఓ మాజీ అధికారి సైబర్ మోసగాళ్ల వలలో చిక్కి రూ.51 లక్షలు నష్టపోయారు. వీడియోకాల్ చేసిన మోసగాళ్లు లఖ్‌నవూ నుంచి మాట్లాడుతున్న పోలీసు అధికారులుగా పరిచయం చేసుకొని, హవాలా కేసులో డిజిటల్ అరెస్టుకు అవకాశముందని బెదిరించారు. "మీ ధ్రువపత్రాలు ఉపయోగించుకొని ప్రయివేటు బ్యాంకులో తెరిచిన ఖాతా నుంచి హవాలా లావాదేవీల్లో రూ.లక్షలు చేతులు మారాయి. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశాం" అని మోసగాళ్లు తెలిపారు. "నేను ఎప్పుడూ లఖ్‌నవూకు రాలేదు. అక్కడ ఏ బ్యాంకులోనూ నాకు ఖాతా లేదు" అని బాధితుడు మొత్తుకున్నా వినకుండా.. కనీసం పదేళ్ల జైలుశిక్ష పడవచ్చని మరింత భయపెట్టారు. ఈ విషయం మరెవరికీ చెప్పకుండా, కేసు విచారణ పూర్తయ్యేదాకా వీడియోకాల్‌కు అందుబాటులో ఉండాలని పురమాయించారు. విచారణలో భాగమని చెప్పి, బాధితుడి బ్యాంకు ఖాతా వివరాలు సేకరించారు. కేసు నుంచి తప్పిస్తామని చెప్పడంతో, రిటైర్డు అధికారి మోసగాళ్లు చెప్పిన ఖాతాకు విడతలవారీగా రూ.51 లక్షలు పంపారు. తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేశారు. సాంకేతిక ఆధారాలతో పోలీసులు అబ్దుల్ హమీద్ అనే ఆపరేటరును అరెస్టు చేసి, మిగతా ముఠా కోసం గాలిస్తున్నారు.

బావిలోకి దూసుకెళ్లిన కారు..

ఒకే కుటుంబంలోని నలుగురి మృతి

దుబ్బాక, విశ్వం వాయిస్ న్యూస్ : సిద్దిపేట జిల్లాలో అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బంధువు దశ దినకర్మకు వెళ్లి తిరిగి వస్తున్న కుటుంబాన్ని బావి రూపంలో మృత్యువు మింగేసింది. దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో బావిలో కారు పడి ఇద్దరు చిన్నారులతో సహా దంపతులు మృతి చెందారు. దుబ్బాక మండలం బల్వంతపూర్‌కు చెందిన దండుగుల రాజు(30) ఇసుక వ్యాపారం చేస్తుంటారు. అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్స్ (4), కుమార్తె శాన్విక(2)తో కలిసి సిద్దిపేటలో బంధువు దశదినకర్మకు హాజరై తిరిగి వస్తుండగా.. అప్పనపల్లి శివారులోకి రాగానే కారు అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది. కొంత సేపటి తర్వాత జరిగిన ఘటనను గుర్తించిన స్థానికులు.. పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. ఘటనాస్థలికి చేరుకున్న సిబ్బంది క్రేన్ సాయంతో బావిలో పడిన కారును బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నలుగురి మృతదేహాలను దుబ్బాకలోని 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో బల్వంతాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఫ్లాట్ యజమానిపై యువకుల దాడి..

విశ్రాంత ఉద్యోగి మృతి

విశాఖ, విశ్వం వాయిస్ న్యూస్ : నగరంలో ఓ విశ్రాంత ఉద్యోగి దారుణ హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో అద్దెకు ఉన్న ఐదుగురు యువకులు మూడు రోజుల క్రితం ఫ్లాట్‌ను ఖాళీ చేశారు. అయితే, వారు ఖాళీ చేసిన ఫ్లాట్‌లోని సామగ్రి ధ్వంసం చేశారనే కారణంతో యజమాని దుర్గాప్రసాద్ యువకులను పిలిపించారు. ఆయనతో మాట్లాడేందుకు వచ్చిన ఇద్దరు యువకులు వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ జరిగింది. వారిలో ఓ యువకుడు దుర్గాప్రసాద్‌పై దాడి చేయడంతో ఆయన మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు

శుక్రవారం, 21 ఆగస్టు, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమూజ బద్ధత

www.viswamvoice.com

తంటికొండ దళితవాడలో

పారిశుద్ధ్యం గాలికి..!

గోకవరం, ఆగస్ట 21, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రామంలోని సంజీవయ్య నగర్ దళితవాడలో కనీస పారిశుధ్య సౌకర్యాలు కరువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుండటంతో దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం పడిన ప్రతిసారి రోజుల తరబడి నీరు నిలిచి ఉండటంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. పంచాయతీ పారిశుధ్య నిబ్బంది క్రమం తప్పకుండా కాలువలు, రోడ్లు శుభ్రం చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో సీజనల్ వ్యాధుల భయం ప్రజలను వెంటాడుతోంది. ఇప్పటికే చిన్నారులు, వృద్ధులు, పెద్దలు అనారోగ్యానికి గురై ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు.

దళితవాడపై అధికారుల నిర్లక్ష్యమేనా?

గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపడుతున్నప్పటికీ తమ వాడలో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని సంజీవయ్య నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి సైతం దళితవాడ సమస్యలను పరిశీలించేందుకు ఇటువైపు రావడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజలకు ప్రాథమిక పారిశుధ్య సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

వ్యాధులు ప్రబలిన తర్వాతే మేల్కొంటారా?

ఇళ్ల మధ్య మురుగునీరు నిలిచి, దోమలు పెరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వ్యాధులు మరింత విజృంభించి ప్రజలు ఆసుపత్రుల పాలైన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందుగానే పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు సంజీవయ్య నగర్ దళితవాడను పరిశీలించి, నిల్వ నీటిని తొలగించడంతో పాటు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, రోడ్లను శుభ్రం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడకుండా అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో

'నెట్ జీరో హెల్త్ క్యాంపస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

సంక్షేమ వసతి గృహాల్లో అందుతున్న సేవలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సంతృప్తి స్థాయిని పెంచేందుకు అధికారులు కృషి చేయాలి..

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ, ఆగస్ట20, విశ్వం వాయిస్ న్యూస్: సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించే లక్ష్యంతో చేపట్టిన "నెట్ జీరో హెల్త్ క్యాంపస్" ప్రాజెక్టు ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ .హరేంధిర ప్రసాద్.. నెట్ జీరో హెల్త్ క్యాంపస్" ప్రాజెక్టు అమలుపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ, గురుకుల పాఠశాల, పంచాయతీ,ద్వామా ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెట్ జీరో హెల్త్ క్యాంపస్ ప్రాజెక్టు అమల తీరు, మొక్కల పెంపకం, సోఫ్ కిట్, ఏర్పాటు, పారిశుద్ధ నిర్వహణ, మధ్యాహ్న భోజనం, వసతి గృహాల్లో చేపట్టిన మరమ్మతులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ వంటి అంశాలపై సంక్షేమ వసతి గృహాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నెట్ జీరో ప్రాజెక్టులో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన "మొక్కల పెంపకం" కార్యక్రమాన్ని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో వేగవంతం చేయాలన్నారు. ఈ నెట్ జీరో హెల్త్ క్యాంపస్ ప్రాజెక్టును జిల్లాలో తొలి దశ కింద 19 సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లాలో పటిష్టంగా అమలయ్యేలా చూడటం ద్వారా విద్యుత్, నీటి వనరులు ఇతర నిర్వహణ వ్యయం తగ్గించడంతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా లోని సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థల ప్రాంగణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. వసతి గృహాల్లో సోఫ్ కిట్ ఏర్పాటు, సోలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన,రుచికరమైన భోజన పదార్థాలు అందించాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి పి. రమేష్, బీసీ సంక్షేమ అధికారి ఏ శ్యామల కుమారి, డ్వామా పీడీ ఎస్.మధుసుధన్, డీపీవో వి. రవికుమార్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ ఏజె శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త రాజకుమారి, నెట్ జీరో హెల్త్ క్యాంపస్ ప్రాజెక్టు జిల్లా సమన్వయకర్త సమన్వ కర్త కె.వీరబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగంపై యువత

స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి

రామచంద్రపురం, ఆగస్ట 20, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏడవ మహాసభ రామచంద్రపురంలోని కామ్రేడ్ చెలికాని రామారావు స్మారక భవనం, అమరవీరుల నగర్ లో జరిగింది. పివైఎల్ రాష్ట్ర నాయకులు బి.సిద్దు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముందుగా బిగిపిడికిలి జెండాను సిద్దు ఎగురవేశారు. ఆ తర్వాత యువజన ఉద్యమంలో అమరులైన కామ్రేడ్ పగడాల వెంకన్న, రాధా సుధాకర్, మురళి, ఇల్లా బాలు రెడ్డి తదితరులకు నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యురాలు పీ.టాన్యా, రామచంద్రపురం సీనియర్ న్యాయవాది మధుసూదన్ రావు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. దేశం, రాష్ట్రంలో పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు విమర్శించారు. మోడీ ప్రభుత్వం పన్నెండేళ్లు పూర్తి చేసుకున్నా, ఏడాదికి రెండు కోట్ల చొప్పున ఇవ్వాల్సిన 24 కోట్ల ఉద్యోగాల్లో కనీసం 15 లక్షలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగిత రేటు 5.5 శాతం పెరిగినా పాలకులకు చీమకుట్టినట్లు లేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువతను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కాక్రోచ్ లతో పోల్చినందునే కాక్రోచ్ జనతా పార్టీ పుట్టుకొచ్చిందని గుర్తుచేశారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, సేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జి, టియర్ గ్యాస్, పెల్లెట్స్ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కాక్రోచ్ ఉద్యమంపై ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవని, జెన్ జి ఉద్యమం ఈ ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం బిజెపికి వత్తాసు పలుకుతూ ప్రత్యేక హోదా, విభజన హామీల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 25 లక్షల ఉద్యోగాలంటూ మాయమాటలు చెబుతున్నారని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఏవని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాదాలని పిలుపునిచ్చారు. పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు వి.చిట్టిబాబు ప్రసంగిస్తూ దేశంలో యువత పెరుగుతుండటం శుభపరిణామమైనా, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు దారుణంగా వైఫల్యం చెందుతున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని, ఏఐ వినియోగంతో అమెజాన్, విప్రో లాంటి కంపెనీలు వేలాది మందిని తొలగిస్తుండటంతో నిరుద్యోగం మరింత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత బెట్టింగ్, జూదం, లోన్ యాప్ ల బారిన పడి ప్రాణాలు తీసుకుంటున్నారని తెలిపారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ ఏరులై పారుతుండటంతో యువత బానిసలవుతున్నారని, అశ్లీల వీడియోలు, సామ్రాజ్యవాద సంస్కృతి కారణంగా దారి తప్పుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని, వెంటనే మద్యం, గంజాయి, డ్రగ్స్ అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐకేఎఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.గనిరాజు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమశంకరం, పివైఎల్ రాష్ట్ర నాయకులు మురళి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు చింతా రాజారెడ్డి, పీడీఎబ్యూ రాష్ట్ర నాయకులు విజయ్, శాంతి ప్రసంగించారు. రంపచోడవరం, అద్దతీగల, దేవీపట్నం, రాజమండ్రి, పెద్దాపురం, కాకినాడ, రామచంద్రపురం ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువతీ యువకులు హాజరయ్యారు. అరుణోదయ కళాకారులు పల్లాల ధర్మారెడ్డి, పి.ఆదిరెడ్డి, పి.సుగ్గి రెడ్డి, కమల్ భాషా, శివ, రవి, హరి తమ ప్రదర్శనలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మాజీ నాయకులు అంబటి కృష్ణ, వానపల్లి నాగరాజు, దళిత యువజన సంఘం నాయకులు సకిలే శ్రీనివాస్, బివిస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆలీ పాల్గొన్నారు. సభ ముగింపులో నూతన కమిటీని ఎన్నుకోవడంతో పాటు పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

గర్భస్థ,భ్రూణ హత్య, లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : గర్భస్థపిండజన్యుపరమైనలోపాలు, క్రోమోజోమ్ సమస్యలను గుర్తించడానికి మాత్రమే ఉల్ట్రా స్కానింగ్ టెక్నిక్ వాడాలి తప్ప, ఈ యొక్క సాంకేతికతను లింగ నిర్ధారణ కొరకు దుర్వినియోగం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి మల్టీ మెంబర్ ఎప్రోపియేట్ అథారిటీ మరియు జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలో చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల సమోరు, తనిఖీలు,ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు తదితరఅంశాల పై కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భ్రూణ హత్యలను అరికట్టడంతో పాటు జిల్లాలో స్త్రీ,పురుష నిష్పత్తి లో సమతుల్యత ను సాధించేందుకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 ను పకగ్బంధీ గా అమలుచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 20 డేకాయి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు.ఆడపిల్లలనిష్పత్తి తక్కువగా నమోదవుతున్న ఆరోగ్య ఆరోగ్య కేంద్రాల పరిధి లో విస్తృత అవగాహన తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తూ లింగ సమానత్వాన్ని సమతుల్యతను కాపాడాలని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాలలో జన్మించే శిశువులలో బర్త్ డిఫెక్ట్స్‌ఉన్న వారి గురించి రికార్డు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ డాక్టర్లు క్రానిక్ మందులు వాడుతూ ప్రజల ప్రాణాల మీదకితెస్తున్నారని వీరికార్యకలాపాలనునియంత్రించాల్సిన బాధ్యత వైద్య నిబ్బందిపై ఉందని ఆ దిశగా ఎప్టీవోలు సహకారం తో చర్యలు చేపట్టాలన్నారు... స్థానిక సవజాత శిశుఆరోగ్య కేంద్రంలో నిబ్బందిని స్థానికం గా జిల్లా కలెక్టర్ వారి ద్వారా నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థశిశువులింగానిన్నిర్ధారించడం, వెల్లడించడం,లింగ నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించరం చట్టవిరుద్ద మని స్పష్టం చేశారు. వైద్య సాంకేతికతనుదుర్వినియోగం చేస్తూ,భ్రూణ లింగ నిర్ధారణకు పాల్పడే వ్యక్తులు, సంస్థ లపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షచూపరాదన్నారు. అలాగే,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే వైద్యులు, సిబ్బంది, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రమే కాకుండా, లింగ నిర్ధారణకు ప్రోత్సహించే, సహకరించే లేదా అటు వంటి చర్యలకు మధ్య వర్తిత్వం వహించే వ్యక్తుల పైనా చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత ,డి ఐ ఓ డాక్టర్ కె వీ సుబ్బరాజు, డాక్టర్ అమల, పెద్దాపురం డి ఐ ఓ ఎన్ ప్రశాంతి, ఎన్జీవో యాక్ట పద్మలత , పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి నాగబాబు, హెల్త్ఈ సూర్యచంద్రరావు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!

నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!

- బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS

WhatsApp channel

మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి

JOIN NOW

లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:

https://whatsapp.com/channel/0029Va7zLL1ES0Uhr9gpAR1E

మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.

యువ ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలి

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

అమలాపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాక్ కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్, అదనపు సీఈవోలు ధీపీ రావు, వెంకటేశ్వరరావులతో కలిసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నోటీసుల జారీ, పంపిణీ, నోటీసుల విచారణ, ఫారం-6, 6A, 7, 8 నిర్వహణ, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ఎన్‌జీఎస్‌పీ తదితర అంశాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పనులు పూర్తయ్యాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న

పనులను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లకు ఫారం-6పై అధికారులు అవగాహన కల్పించి, ఓటర్ల జాబితాలో వారి వివరాలు నమోదు చేసుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. యువ ఓటర్లు 'నా ఓటు-నా భాద్యత' అనే స్ఫూర్తితో ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు కూడా అర్హత కలిగిన యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.సుబ్బారావు, జిల్లా పరిపాలన అధికారి నాగలక్ష్మమ్మ, రెవెన్యూ నిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు బ్రోచర్ ఆవిష్కరణ

అమలాపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నల్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి నల్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్ల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను గురువారం అమలాపురం పార్లమెంటు సభ్యుడు గంటి హరీష్ మాధుర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అదబాల సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణ, యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నిర్వాహకులతో వారు చర్చించారు. ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను వెలికితీసుకునేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులను

ప్రోత్సహించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. టోర్నమెంట్‌లో యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అదబాల సత్యనారాయణ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయవచ్చన్నారు. నల్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. క్రికెట్ జట్ల రిజిస్ట్రేషన్ కోసం నిర్వహణ సభ్యులు ఫణి కుమార్‌ను 9652667777, 7468881999 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, పట్టణ బీజేపీ అధ్యక్షుడు అయ్యల భాష్, అంబాజీపేట మండల అధ్యక్షుడు కురసా అంజనేయులు, నల్ల సంజయ్, అయ్యగారి సుందర్, గోకరకొండ గంగన్నస్వామి, సంసాని రత్నకుమార్, డీవీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో విజయవంతంగా

సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

రామచంద్రపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం నుంచి విచ్చేసిన ఏవో మనోహర్, మండల వ్యవసాయాధికారి టీవీఆర్ మణిదీప్ జగన్నాయకులపాలెం, ద్రాక్షారామం గ్రామాల్లో పాల్గొని, రైతులకు ఎలుకల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పంటలను ఆశించే ఎలుకలను సమర్థవంతంగా అరికట్టడం ద్వారా దిగుబడిని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఎలుకల నివారణకు పొలం గట్లు, కాలవ గట్లపై ఉండే పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులు వివరించారు. గట్లను వీలైనంత వరకు చిన్నవిగా చేసి, ఎలుకలు కన్నాలు పెట్టకుండా చూడాలన్నారు. ఎర తయారీ విధానం గురించి వివరిస్తూ.. మొదటి రోజుల్లో 96 భాగాలు నూకలు లేదా బియ్యానికి, 2 భాగాలు వంటనూనె, 2 భాగాలు బెల్లం కలిపి కన్నాల వద్ద ఉంచి ఎలుకలు అలవాటు పడేలా చేయాలని తెలిపారు. ఒకే పొలంలో కాకుండా గ్రామంలోని లేదా మండలంలోని రైతులందరూ ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన చేపడితేనే పూర్తి ఫలితం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో

సత్తా చాటిన మోడరన్ విద్యార్థి రామ్ సాకేత్



రామచంద్రపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఏపీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ లో బదో తరగతి చదువుతున్న పంపన రామసాయి సాకేత్ అండర్-11 కేటగిరీలో కుమిటే, కాటా విభాగాల్లో సత్తా చాటాడు. కుమిటే విభాగంలో మూడు గోల్డ్ మెడల్స్, కాటా విభాగంలో రెండు సిల్వర్ మెడల్స్, ఒక బ్రాంజ్ మెడల్ సాధించినట్లు అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో రామ్ సాకేత్‌ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, ప్రైమరీ స్కూల్ నిబ్బంది అభినందించారు. రామ్ సాకేత్ భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని జి.వి. రావు, రమాదేవి ఆకాంక్షించారు.

ఈ నెల 22న కాకినాడ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో

"వన్ మంత్-వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్"

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని ఈ నెల 22 కాకినాడ రూరల్ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించే ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం ఈనెల 21న ప్రభుత్వ శెలవు కారణంగా శుక్రవారానికి బదులుగా ఈ నెల 22వ తేదీ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అంశాన్ని అర్జీదారులు, డివిజన్, మండల అధికారులు గమనించి జిల్లా కలెక్టర్ కోరారు. 22వ తేదీ, శనివారం రమణీయ పేటలోని కాకినాడ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉ.10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడంజరుగుతుందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అలాగే డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు శనివారం కాకినాడ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9:30 నిమిషాలకే విధిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

టీడీపీ నాయకుడు వెంకన్నబాబు మృతదేహానికి

ఎంపీ హరీష్ బాలయోగి నివాళి

అమలాపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ నండ్రాల వెంకన్నబాబు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకన్నబాబు మృతదేహానికి అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకన్నబాబు మృతదేహాన్ని సందర్శించిన ఎంపీ హరీష్ బాలయోగి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వెంకన్నబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, వెంకన్నబాబు మృతి టీడీపీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీ హరీష్ బాలయోగి వెంకన్నబాబు అంతిమయాత్రలో పాల్గొన్నారు. వెంకన్నబాబు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో వారికి అండగా ఉంటామని తెలిపారు. ఎంపీ వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమలాపురంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

అమలాపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను అమలాపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అమలాపురం నల్ల వంతెన వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబి అధ్యర్యం వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్తూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. భారతదేశంలో కంప్యూటర్ సాంకేతికతకు ప్రాధాన్యత కల్పించి ఆధునిక సాంకేతిక రంగానికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలోని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి రాజీవ్ గాంధీ కృషి చేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక వైపు నడిపించేందుకు కృషి చేసిన దార్శనిక నాయకుడని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని వారు పేర్కొన్నారు. దేశ ప్రజల కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు, ఏఐసీసీ సభ్యుడు ఏర్రగొర్ర రవీంద్ర, పీసీసీ మాజీ కార్యదర్శి దేవరపల్లి రాజేంద్రబాబు, అమలాపురం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిలేశ్వరం రాధాకృష్ణ, మహిళా నాయకురాలు మహబూబ్ షకీలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

ఫెర్మాట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

రామచంద్రపురం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త పియేర్ డి ఫెర్మాట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు రామానుజన్ మ్యాథమెటిక్స్ లైబ్రరీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డా. కె.వి.వి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గణితశాస్త్రంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని, ప్రశ్నించే మరియు అన్వేషించే దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథి డా. కె.వి.వి. సత్యనారాయణ 45 సంవత్సరాల బోధనా అనుభవం ఉండటంతో పాటు గణితశాస్త్ర చరిత్రపై విశేష అవగాహన ఉంది. ఆయన 19 పుస్తకాలను రచించారు. గణిత రంగానికి చేసిన విశిష్ట సేవలకు గాను "గణిత తపస్వి" అనే బిరుదును పొందారు. ఈ కార్యక్రమాన్ని గణితశాస్త్ర అధ్యాపకులు బి.శ్రీనివాస రెడ్డి సమన్వయంతో నిర్వహించారు. కళాశాలలోని ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో గణితశాస్త్రంపై ఆసక్తి, పరిశోధనా దృక్పథం మరియు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేలా సాగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ అధ్యక్షులు డా. ఎస్.వి. రమణ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

గోలి ఆదిత్యకు అక్షర ఆర్థిక సహాయం

రావులపాలెం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : రంగంపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గోలి ఆదిత్య బట్టల షావులోపనిచేస్తుం పెద్దాపురం నుంచి వెంకటాపురం వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది రెండు చేతులు విరిగిపోయినవి జిఎస్ఎల్ హాస్పిటల్ లో చైర్యం జరుగుతుంది ఆపరేషన్ వేసి రాడ్లు వేశారు వీళ్ళ ఆర్థిక పరిస్థితి బాగాలేనికారణంగా అక్షయ సేవా సంస్థను ఆర్థిక సహాయం కోరగా సంస్థ నుంచి .10000 రూపాయలు. కే పావని .1000 రూపాయలు. ఓలేటి కన్నయ్య 500 రూపాయలు మొత్తం 11500 రూపాయలు సంస్థ సభ్యులు చేతుల మీదుగా ఆదిత్య తండ్రికి ఇవ్వడం జరిగింది దీనికి సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేశారు.

యనమల గార్డెన్‌లో రెండవ రోజు కొనసాగిన వరుణ యాగం

పుష్యంగి మహర్షికి విశేష పూజలు చేసిన రైతులు - వరుణ యాగాన్ని సందర్శించిన తుమ్మల, జ్యోతుల
పూజా కార్యక్రమాలను వీక్షించిన ఐ.వి రోహిత్, పెంటకోట భాస్కర్

కోటనందూరు ఆగస్టు 20 విశ్వం వాయిస్ న్యూస్ : వేద మంత్రాల ఘోషించాయి.. జల జపం..హోమాలు.. ఋత్విక్కుల అభిషేకాలు.. రైతు కుటుంబాలు పుష్యంగ మహర్షికి విశేష పూజలతో యనమల గార్డెన్స్‌లో ఆధ్యాత్మిక అనుభూతితో భక్త జనులు భక్తి పారవశ్యం పొందారు.ప్రజాహితం కొరకు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సారధ్యంలో యనమల గార్డెన్స్ లో మహావరుణయాగం పూజలు కొనసాగుతున్నాయి.త్రయాహ్నిక దీక్ష వరుణ యాగం 2వ రోజు పూజాకార్యక్రమాలు భక్తిపర్యంతం చేసాయి.ఓవైపు ఋత్విక్కుల హోమాలు మరో వైపు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ రైతుకుటుంబాల దంపతుల చేత అభిషేకాలు నిర్వహించారు. యాగం ఆద్యంతం మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి పర్యవేక్షించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలని, సమాజశ్రేయస్సు కోసం వరుణ కటాక్షం కొరకు మహా వరుణ యాగం వైభవోపేతంగా యనమల గార్డెన్స్ లో జరుగుతున్న ఆధ్యాత్మిక వైభవాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో రైతు ప్రతినిధులు తరలి వచ్చారు

వరుణ యాగాన్ని సందర్శించిన జ్యోతుల,తుమ్మల

వరుణుడు కటాక్షించి, రైతులు, సర్వజీవుల క్షేమం కొరకు యనమల తలపెట్టిన వరుణ యాగాన్ని జిల్లా ప్రముఖులు సందర్శించారు.జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు లతో పాటు జిల్లాకు చెందిన పలువురు సందర్శించారు.పుష్యంగ మహర్షిని దర్శించుకుని వరుణ కటాక్షం కోసం ప్రార్థించారు. యనమల గార్డెన్స్ లో జరుగుతున్న వరుణ యాగం ఫలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐవీరోహిత్,లోవ దేవస్థానం చైర్మన్ పెంటకోట భాస్కర నారాయణ ఆకాంక్షించారు. యనమల మహా సంకల్పం అభినందనీయమన్నారు. యనమల గార్డెన్స్‌లో రెండో రోజు జరిగి వరుణ యాగం పూజాకార్యక్రమాన్ని వీక్షించిన ఐవీ రోహిత్,పెంటకోట భాస్కర సత్యనారాయణ వరుణ కటాక్షం జరుగుతున్న యాగంలో పాల్గొన్న రైతు దంపతులను అభినందించారు. నిండు మనసుతోయనమల తలపెట్టిన మహాయజ్ఞం వల్ల తుని నియోజకవర్గం సస్యశ్యామలమై రైతుసుభిక్షంగా ఆనందదాయకంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - 2026 లోని

వివిధ ప్రక్రియలను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ, ఆగస్టు 21, విశ్వం వాయిస్ న్యూస్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో గల వివిధ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా, అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఏరు నియోజకవర్గాల ఈఆర్వో లను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్ర ముఖ్య ప్రధాన ఎన్నికల అధికారి వికేష్ యాదవ్ జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, జిల్లాల వారీగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియల పురోగతి పై సమీక్షించారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులతో కలసి పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జిల్లాలో మొత్తం 31,695 నోటీసు లకు గాను, ప్రస్తుతం కేవలం 1,305 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని,వీటిని నేటి సాయంత్రానికి పూర్తి చేస్తామని,ఇప్పటి వరకు చేపట్టిన 2,973 విచారణ లలో 90 శాతం ప్రక్రియ పూర్తయిందని,పత్రాల సమర్పణ లో జాప్యం వల్ల ఆగిపోయిన మిగిలిన కేసులను కూడా త్వరలోనే కొలిక్కితీసుకువస్తామని కొత్త ఓటర్ల నమోదు మరియు వివరాల సవరణ కు సంబంధించి ఫారమ్ 6లో 8,396, ఫారమ్ 8లో 5,386 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని,ఈ దరఖాస్తులన్నిటినీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని,నిర్దేశ షెడ్యూ ల్ లోపే పరిష్కరించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని...ఇక బుక్ ఆఫ్ కాల్‌లో ఉన్న 6 పెండింగ్ అంశాలను, ఎస్ఓఎన్‌టీకి సంబంధించిన 5 ఫిర్యా దులను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన స్పష్టత వచ్చిందని, ఎన్ని కల కమిషన్ నిర్దేశించిన గడువులోగా అన్ని ప్రక్రి యలు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్య ప్రధాన ఎన్నికల అధికారి వారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్వోలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి అర్హులైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రక్రియలో అధికారులు అప్రమత్తం గా వ్యవహరించాలన్నా రు. నోటీసుల జారీ,అందజేత , క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సేకరించిన సమాచారం ఆధారంగా జారీ చేయా ల్సిన నోటీసులు, వాటిని సంబంధిత వ్యక్తులకు సకాలంలో అందజేసే విధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు.హియరింగ్ పార్ట్ ఫైనల్ స్థితిగతులపై సమీక్షిస్తూ దాఖలైన వినతు లు, అభ్యంతరాల విచార ణ (హియరింగ్) నాణ్యత తో, పారదర్శకంగా పూర్తయ్యే లా చూడాలన్నారు.ఫారం 6, 7, 8 ల స్వీకరణ పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు రాబో యే 22, 23 మరియు 29, 30 తేదీల లో జిల్లా వ్యాప్తం గా నిర్వహించనున్న ప్రత్యేక ప్రచార దినాలను అన్ని పోలింగ్ కేంద్రాల్లో విజయ వంతం చేసి అర్హులందరూ ఓటు హక్కు పొందేలా కృషి చేయాలనిఆదేశించారు. ఓటర్ల సందేహాలు, సమస్యలను నేరుగా బిఎల్ఓ లతో మాట్లాడి పరిష్కరించుకునేందుకు ఉద్దేశించిన బుక్ ఏ కాల్ విత్ దీూా వినతులను ప్రాధాన్యత ప్రకారం త్వరితగతిన పరిష్కరిం చాలన్నారు.నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ద్వారా వస్తున్న ఫిర్యా దులను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.సీఈఓ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ డాక్టర్ డి తిప్పే నాయక్, ఈ ఆర్ ఓ లు,జగ్గం పేట ఈఆర్వో ఎన్ వివి సత్యనారాయణ, పెద్ద పురం ఈ ఆర్వో పి కృష్ణమూర్తి,పిఠాపురం ఈఆర్వో,ఎ భారతి, కాకి నాడ సిటీ ఈఆర్వో, కేటీ సుధాకర్ ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జగన్నాథం ,తదితరులు పాల్గొన్నారు.

పి.కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం

అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే దివ్య

కోటనందూరు, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ప్రతిధ్వనిస్తున్నారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా తుని నియోజకవర్గంలోని ప్రజాసమస్యలను అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్న తీరు ప్రశంసలందుకుంటున్నాయి. ఈ సెషన్స్ లో 3వ సారి అవకాశం దక్కించుకున్న ఎమ్మెల్యే దివ్య ఈరోజు కోటనందూరు మండలానికి సంబంధించి మరో సమస్యను అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. కోటనందూరు మండలంలో పి.కొట్టాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు అయినప్పటికీ ప్రారంభించడంలో ముందడుగు పడలేదన్న యనమల దివ్య భవననిర్మాణానికి ఈనిధి పిబ్రవరి నెలలోనే రోడ్లు భవనాల శాఖకు స్థలాన్ని అప్పగించినప్పటికీ ఇంకా శంఖుస్థాపన నకు నోచుకోలేదని ఆమె ప్రభుత్వానికి తెలిపారు. ప్రస్తుతం కోటనందూరులో మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని ఇది పి.కొట్టాం పరిసర గ్రామాలకు దూరాభారం కావడం వల్ల తన అభ్యర్థన మేరకు ఇక్కడ కొత్తగా రెండవ పీహెల్త్‌ని మంజూరు చేశారన్నారు. గ్రామీణులకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు త్వరితగతిన కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

ఈ నెల 25 వ తేదీన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

కాకినాడ, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈనెల 25 వ తేదీన ఉదయం 10:30 నుండి కాకినాడలోని జడ్పీ కార్యాలయ సమావేశ మందిరం లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.వి.ఎస్ లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

నిబంధనలు అతిక్రమించే

సినిమా థియేటర్ల లైసెన్స్ రద్దు..

కాకినాడ పద్మప్రియ థియేటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

కాకినాడ, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రభుత్వం నిర్దేశించిన టికెట్ల ధరల కంటే అధిక ధరలు వసూలు చేసే సినిమా థియేటర్ల యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హెచ్చరించారు. గురువారం సంయుక్తకలెక్టర్ అపూర్వ భరత్.. రెవెన్యూ, అగ్నిమాపక,తూనికలు కొలతలు,ఆహార భద్రత ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి కాకినాడ పట్టణంలోని పద్మప్రియ థియేటర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో సినిమా హాలులో టికెట్ల విక్రయతీరు,తినుబండారాల అమ్మకాలు,మరుగుదొడ్ల లో పారిశుధ్య పరిస్థితులపై ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. సినిమా థియేటర్ లలో టికెట్లు బ్లాక్ లోవిక్రయం,తినుబండారాల పై నిర్దేశిత ధరల కంటే అత్యధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తమకు అందిన ఫిర్యాదుల మేరకు తనిఖీలునిర్వహించి నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా టికెట్లపై నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేసినా, ప్రేక్షకులకందించేతినుబండారాలను అదనపు ధరలకు అమ్మినా సంబంధిత థియేటర్ యాజమాన్యంపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా, సినిమా హాలుకు విచ్చేసే ప్రజల సౌకర్యార్థంతాగునీటి ఏర్పాట్లుసక్రమంగాఉండేలా చూడాలని,మరుగు దొడ్లలో ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలనియాజమాన్యా నికి జేసీ సూచన చేశారు. ఈ పరిశీలనలో జిల్లా అగ్నిమాపక అధికారి కృప వరం,కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, ఆహార భద్రత తనిఖీ, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని అన్ని రకాల వాణిజ్య మరియు పారిశ్రామిక యూనిట్లకు ఒకే చోట పరిష్కారాలు అందించే ఉద్దేశంతో

అందుబాటులోకి వివన్ స్టాప్ పోర్టల్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని రకాల వాణిజ్య మరియు పారిశ్రామిక యూనిట్లకు ఒకే చోట పరిష్కారాలు అందించే ఉద్దేశంతో వన్ స్టాప్ పోర్టల్ ను అందుబాటు లోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ పోర్టల్‌లో కేవలం 5 నిమిషాల కంటే తక్కువ సమయంలో నమోదు చేసుకోవడం ద్వారా, జిల్లాలోని పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు తమకు ఎదురవుతున్న సమస్యలు, వివిధ విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లవచ్చని తెలిపారు. అదేవిధంగా,తమ సంస్థల్లో చేపడుతున్న ఉద్యోగ నియామకాల వివరాలను నమోదు చేయడంతో పాటు,ప్రస్తుతం లేదా భవిష్యత్తులో వివిధ హోదా లలోతమకుఅవసరమయ్యే ఉద్యోగుల వివరాలను కూడా ప్రభుత్వానికి తెలియ జేయవచ్చని వివరించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వన్ స్టాప్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ సంస్థలకు సంబంధించిన సమస్యలు, విజ్ఞప్తులు,ప్రస్తుత మరియు భవిష్యత్ ఉద్యోగ నియామకాల అవసరాల వివరాలను పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేయాలని కోరారు. https://companies.apedb.in/register పోర్టల్ లో నమోదు ప్రక్రియ కు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే జిల్లా పరిశ్రమల కేంద్రంను నేరుగా సంప్రదించవచ్చని,లేదా మొబైల్ నంబర్ 9394540044కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా లోని పరిశ్రమలు, వాణిజ్య సంస్థల సమస్యలు మరియు విజ్ఞప్తులను పరిష్కరించడం,వారికి అవసరమైన సహకారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

మెడికల్ కాలేజీ పనులను వేగవంతం చేయాలి

- విద్యార్థులకు వసతి.. భద్రతకు ప్రాధాన్యం - ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి
- మెడికల్ కాలేజీ రాష్ట్రంలోనే వేగంగా ముందుకు సాగుతోంది - 23 పీజీ హోమియో సీట్లు కాపాడుకున్నాం
- జీజీహెచ్ పై ప్రజలకు నమ్మకం పెరిగింది- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, జాతీయ వార్తా ప్రపంచం, ఆగస్టు 20 : నగరంలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనుల పురోగతిపై ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. మెడికల్ కాలేజీలో నిర్మించిన రెండు లెక్చరర్ గ్యాలరీలను కూటమి నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం మెగా సంస్థ ప్రతినిధులు, మెడికల్ కాలేజీ అధ్యాపకులు, అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. వీటిలో విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ ఐదు కాలేజీల నిర్మాణానికి సుమారు రూ.8 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ నిర్మాణానికి సుమారు రూ.450 కోట్ల నుంచి రూ.465.75 కోట్ల వరకు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో చేపట్టిన ఐదు మెడికల్ కాలేజీలతో పోలిస్తే రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ పనులు కొంత వేగంగా ముందుకు సాగుతున్నాయని పురంధేశ్వరి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎప్పటికప్పుడు సమీక్షలునిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేయడం వల్లే ఈ పురోగతి సాధ్యమైందని అభినందించారు. అయితే ఇంకా కొన్ని పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. ఇప్పటికే విద్యార్థులు కాలేజీలో చేరారని, సుమారు 500 మంది విద్యార్థులకు సరిపడే బాలుర, బాలికల హాస్టల్ సామగ్రి అందుబాటులో ఉందని తెలిపారు. కొత్తగా చేరే విద్యార్థులకు కూడా అవసరమైన వసతి కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా బాలికల హాస్టల్ విషయంలో పూర్తి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపల్, యాజమాన్యానికి సూచించినట్లు చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న జీ+7 బాలుర, బాలికల హాస్టళ్ల పనులు పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వైద్య విద్య సామాన్య కుటుంబాలకు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టిందని పురంధేశ్వరి తెలిపారు. మెడికల్ సీట్లు పెరిగితే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు వైద్య విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 100 మెడికల్ సీట్లు ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని, ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా 605 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యరంగ మంత్రి సత్యకుమార్ యాదవ్ మెడికల్ కాలేజీలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. సమీక్షలో గుర్తించే సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జీజీహెచ్‌పై ఎంపీ పురంధేశ్వరి, టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన హాస్పిటల్ కమిటీ సభ్యులు, తాను, కూటమి నాయకులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జీజీహెచ్‌లో రోజుకు సుమారు 400 మంది ఓపీకి వచ్చేవారని, ప్రస్తుతం ప్రజల్లో పెరిగిన విశ్వాసంతో రోజుకు సుమారు 2,000 మంది వరకు ఓపీకి వస్తున్నారని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులు తీసుకురావడంతో పాటు వైద్య సిబ్బంది సహకారం, మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో సిబ్బంది కొరతను కూడా అధిగమిస్తున్నామని చెప్పారు. మెడికల్ కాలేజీ పనులపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తూ టైమ్‌లైన్ ప్రకారం పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బ్యాచ్ విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించే స్థాయికి పనులు వచ్చాయని, కొత్త బ్యాచ్ విద్యార్థులు చేరేలోపు మరిన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. రాజమహేంద్రవరంలోని అల్లూరి రామలింగయ్య హోమియోపతి కళాశాలలో గతంలో కనీస మౌలిక వసతులు, సిబ్బంది కొరత కారణంగా పీజీ సీట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాజమహేంద్రవరంతో పాటు గుడివాడ, కడపలోనూ పీజీ సీట్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఎంపీ పురంధేశ్వరి చొరవతో ఢిల్లీలో కేంద్ర ఆయుష్ శాఖతో సంప్రదింపులు జరిపి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అందర్‌టేకింగ్ ఇప్పించడంతో రాజమహేంద్రవరంలోని హోమియోపతి కళాశాలకు చెందిన 23 పీజీ సీట్లను కాపాడుకోగలిగామని చెప్పారు. అదే విధంగా గుడివాడ, కడప ప్రాంతాల పీజీ సీట్లను కూడా కాపాడేందుకు ఎంపీ చేసిన ప్రయత్నాలు ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అల్లూరి రామలింగయ్య హోమియోపతి కళాశాలలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇటీవల ఎంపీ పురంధేశ్వరి శంకుస్థాపన కార్యక్రమంలో తాను కూడా పాల్గొన్నానని తెలిపారు. గత ప్రభుత్వ వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలాంటి పరిస్థితులు వచ్చాయని విమర్శించారు.

.మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై ద్వంద్వ వైఖరి ఎందుకు?

మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యతిరేకించడంపై ఎమ్మెల్యే వాసు ప్రశ్నలు సంధించారు. 2020లో వైసీపీ ప్రభుత్వం జీఎంఆర్‌తో పీపీపీ విధానంలో భోగాపురం ఎయిర్‌పోర్టు ఒప్పందం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. పీపీపీ విధానాన్ని అప్పట్లో అనుసరించినప్పుడు తప్పు కానిది, ఇప్పుడు మెడికల్ కాలేజీల నిర్మాణానికి అదే విధానాన్ని అనుసరిస్తే ఎలా తప్పవుతుందని ప్రశ్నించారు. ప్రజలు, విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలను ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ముందుకు తీసుకెళ్తామని ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. జీజీహెచ్‌కు అనుబంధంగా 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి కూడా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎంపీ పురంధేశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. పుష్కరాల సమయానికి రూ.100 కోట్లతో భవనం పూర్తి చేస్తామని గతంలో చెప్పారని, గత ఏడాది మార్చిలో స్థల పరిశీలన కూడా జరిగిందని, అయితే ఇప్పటివరకు పనుల పురోగతిపై స్పష్టత లేదని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని కోరారు. ఈ అంశంపై పురంధేశ్వరి స్పందిస్తూ.. 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం స్థానికుల ఆకాంక్ష అని, ఎమ్మెల్యే ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు, విద్యార్థుల వసతి, బాలికల భద్రత, జీజీహెచ్ అభివృద్ధి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హోమియోపతి కళాశాల పీజీ సీట్లు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు.

వేడుకలకు సేవా రూపం దిద్దడం అభినందనీయం

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి
పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెట్లు, గొడుగులు పంపిణీ

రాజమహేంద్రవరం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : మన అభిమాన హీరోల వేడుకలను పెద్ద పెద్ద బ్యానర్లతో, డిజె సౌండ్లతో, కుర్ర కారు కేరింతలతో నిర్వహిస్తూ దటం చూస్తుంటాం. అయితే అలాంటి వేడుకలను సేవా రూపంలోకి మార్చి సమాజ సేవకు అంకితం కావడం చాలా అభినందనీయమని, ఈ విషయంలో చిరంజీవి అభిమాని పడాల శ్రీనివాస్ చేస్తున్న కృషి అమోఘమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రశంసించారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు లింగం పేట కొత్త రోడ్ విజయదుర్గ అమ్మ వారి ఆలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవకుడు, ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పడాల శ్రీనివాస అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ పురందరీ శ్వరితోపాటు జనసేన నగర ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నేత, గుదా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, జనసేన నగర అధ్యక్షులు వై.శ్రీను గారు, నగర ప్రముఖులు ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్ల శంకర్ రావు, సీ సీ సీ ఎండి పంతం కొండలరావు, బీజేపీ రాజానగరం ఇంచార్జి నిరుకొండ వీరన్న చౌదరి, కాకినాడ బీజేపీ యువ మోర్చా ఇంచార్జి మాదేపల్లి కళ్యాణ్, ప్రముఖ వ్యాపార వేత్త నామన వాసు, పలువురు నగర నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా విజయ దుర్గ ఆలయంలో పూజలు చేసి చిరంజీవి కి సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ పడాల శ్రీనివాస్ సేవా తత్పరితను కొనియాడారు. దాతృత్వానికి సమాజ సేవకు దబ్బు ఉంటే సరిపోదని సహృదయం ఉండాలని అటువంటి మంచి మనసు గల వ్యక్తి పడాల శ్రీను అని అభినందించారు. అతడి ఆర్థిక స్తోమత అంతంత మాత్రమైనా తన అభిమాన హీరో చిరంజీవి జన్మదినానికి ప్రతి ఏట సేవా కార్యక్రమాలు చేస్తూ చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. యువత దీన్ని మార్గదర్శకంగా తీసుకొని ముఖ్యమైన వేడుకలను సేవా రూపంలో చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పడాల శ్రీనివాస్ సమకూర్చిన హెల్మెట్లను వాహన చోదకులకు అందజేశారు. వృద్ధులకు గొడుగులు పంచారు. స్థానికులకు మొక్కలు అందజేసి వాటిని సంరక్షిస్తామని పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెగా అభిమానులు, స్థానిక పెద్దలు విజయదుర్గా ఆలయ ధర్మకర్త పడాల వెంకటేష్, ఆయన మిత్రబృందం, నల్లెళ్ల రమేష్, నాగులపల్లి మధు, కాశి విశ్వనాథ్, బ్యాంక్ డైరెక్టర్లు పిల్లి శ్యామ్, ముదిగి శ్రీనివాస్ కాపు, పిల్లి శ్యామ్, దేసినీడి రాంబాబు, చంద్రశేఖర్, నీలి కిషోర్, పడాల యశోదా కృష్ణ ఫ్రెండ్ సర్కిల్, కే.సండీపు, కే.లచ్చిరాజు, నల్లెళ్ల సత్యరాజు, ఎం వి ఎస్ గాంధీ, వాసంశెట్టి నాగబాబు, పితాని ప్రశాంత్, జోగా వంశీకృష్ణ, వి.హనుమంతు, సత్యనారాయణ, నంబూరు శివ, జాజిమొగ్గల రాజు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పురుసు బ్రహ్మణ్యం, మాణిక్యం, మహేంద్ర, పడాల ప్రసాదు, ఎర్రంశెట్టి కొండ, బిజెపి నాయకుడు మజ్జి శివ సతీష్, కేరళ శ్రీదేవి, నాగమణి లక్ష్మి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర సెలక్షన్ కమిటీ సభ్యుడిగా మనోజ్ బాబు

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నెహ్రూ యువ కేంద్ర, మై భారత్ - తూర్పుగోదావరి జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడిగా శ్రీ కందుకూరి మనోజ్ బాబు ఎంపికయ్యారు. యువజన కార్యక్రమాలు, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ కమిటీ సభ్యుడిగా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో యువతను ప్రోత్సహించడం, యువజన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం, ప్రతిభావంతులైన యువతకు అవకాశాలు కల్పించే కార్యక్రమాల్లో సెలక్షన్ కమిటీ సభ్యుడిగా మనోజ్ బాబు భాగస్వామ్యం కానున్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని నెహ్రూ యువ కేంద్రకు సంబంధించిన ఈ బాధ్యత దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

మండల వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శిగా పైడిమళ్ల

పైడిమళ్ల జక్కంపూడి కుటుంబానికి కృతజ్ఞతలు

కోరుకొండ ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : కోరుకొండ మండల వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శిగా పైడిమళ్ల కిషోర్ ఎంపికైనట్లు వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తెలియచేశారు. గురువారం కోరుకొండ మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కిషోర్‌ను పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ అతి సామాన్య కార్యకర్త అయిన తనపై జక్కంపూడి కుటుంబం ఎంతో నమ్మకం ఉంచి కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు జక్కంపూడి కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. అదేవిధంగా అందరితో కలిసి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు గ్రామస్థులకు కృత జ్ఞతలు తెలిపారు.

జగన్నన్నకు రాఖీ కట్టిన దుంగా మంగ

రాజమహేంద్రవరం, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవాలయం మాజీ చైర్ పర్సన్ దుంగా మంగ లక్ష్మీ ముందస్తుగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్‌ను దుంగా మీరా సురేష్, దుంగా మంగా లక్ష్మీ దంపతులు కలుసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి తనవెంటే ఉంటూ వచ్చిన సురేష్ దంపతులను జగన్ అభినందిస్తూ రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వమేనని, త్వరలో పాదయాత్రతో జనం ముందుకు రానున్నట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం జనంలో ఉండాలని సురేష్ దంపతులను ఆదేశించారు జగన్. తూర్పు గోదావరి జిల్లా రాజకీయాలను రాజమండ్రిలో పార్టీ పరిశీలిస్తూ జగన్ ఆరా తీశారు.జగనన్న ను మళ్ళీ సిఎం చేసే వరకు తాము విశ్రమించమని ఈ సందర్భంగా మీరా సురేష్ దంపతులు తెలిపారు. అధినేత క్యాడర్ తో ముఖా ముఖి మాట్లాడటం ప్రజా సమస్యలు, పార్టీ అంతర్గత వ్యవహారాలు చర్చించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

గాయత్రి ఇసుక ర్యాంప్ నుంచి లారీలు...

రోడ్డుపై మట్టి, దుమ్ముతో ప్రజలకు నరకయాతన



రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 20, విశ్వం వాయిస్ న్యూస్ : గాయత్రి ఇసుక ర్యాంప్ నుంచి ఇసుక తరలిస్తున్న లారీల దందాతో ధవళేశ్వరం ప్రజలకు దుమ్ము కష్టాలు తప్పడం లేదు. స్థానిక కాయర్ బోర్డు కార్యాలయం సమీపంలో ఇసుక లారీల నుంచి జారిపడుతున్న మట్టి, ఇసుక రోడ్డుపై పేరుకుపోతోంది. లారీలు రాకపోకలు సాగించిన ప్రతిసారీ భారీగా దుమ్ము లేస్తుండటంతో వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై మట్టి పేరుకుపోతున్నా పట్టించుకునే నాథుడే లేడా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దుమ్ముతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి ఏర్పడటంతో ప్రమాదాల భయం నెలకొంది. ఇసుక తరలింపుతో ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నా.. ప్రజలకు మాత్రం దుమ్ము, మట్టి, అనారోగ్య సమస్యలే మిగులుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు రోడ్డుపై మట్టి జారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి నీటిని చల్లాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, రహదారి భద్రత కంటే ఇసుక రవాణానే ముఖ్యమా? అంటూ అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీస్ & రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

ఆ హీరో నా జీవితాన్నే మార్చేశాడు..

అతని వల్లే ఇప్పుడు ఇలా ఉన్నా.. : మృణాల్ ఠాకూర్

మృణాల్ ఠాకూర్ క్రేజ్ గురించి తెలిసిందే. బుల్లితెరపై కుంకుమ్ భాగ్య సీరియల్ ద్వారా ఫేమస్ అయిన ఈ అమ్మడు.. నెమ్మదిగా సినీరంగంవైపు అడుగులు వేసింది. ఆ తర్వాత తెలుగు, హిందీ భాషలలో వరుస సినిమాలతో అలరించింది. ఈరోజు మృణాల్ 34వ పుట్టినరోజు. టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే పాపులర్ అయిన హీరోయిన్స్ లో ముందు వరసలో ఉంటుంది మృణాల్ ఠాకూర్. బాలీవుడ్ నుంచి వచ్చిన ఈ చిన్నది తెలుగులో తొలి సినిమాతోనే భారీ హిట్ అందుకుంది. అంతే కాదు అదే సినిమాలో తన అందం, అభినయంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. నేడు ఈ చిన్నదాని పుట్టిన రోజు. మృణాల్ ఠాకూర్ పుట్టిన రోజు సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు పెడ్తెతున అమెకు విషెస్ తెలుపుతూ పోస్ట్ లు షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె గతంలో చేసిన కామెంట్స్, ఆమెకు సంబంధించిన కొన్ని క్రేజీ వార్తలు సోషల్ మీడియాలో మరోసారి వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే గతంలో ఆమె తనకు ఓ హీరో చేసిన సాయం గురించి కూడా మాట్లాడింది. మొన్నటివరకు తెలుగులో వరుసగా సినిమాలు చేసిన మృణాల్.. ఇప్పుడు సినిమాల స్పీడ్ తగ్గించింది. పీతాకాలంతో ను టాలీవుడ్ ను పలకరించింది మృణాల్. తర్వాత వెంటనే హాయ్ నాన్న సినిమా చేసింది. ఈ రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. తర్వాత విజయ్ దేవరకొండతో కలిసి సినిమా చేసింది. ఫ్యామిలీ స్టార్ అనే సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాంతో చిన్న గ్యాప్ తీసుకొని కల్కిలో ఓ చిన్న రోల్ చేసింది. ఆతర్వాత డెకాయిట్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ చెప్పిన మాటలు తన జీవితాన్నే మార్చేశాయని తెలిపింది. మొదట్లో శరీరం పై వచ్చిన విమర్శలకు చాలా బాధపడ్డానని.. ఆ కామెంట్స్ ను తట్టుకోలేక పోయేదాన్ని. విపరీతంగా ఏడ్చేసాను. అలా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను.. అదేసమయంలో తన జీవితంలో అక్షయ్ కుమార్ ఇచ్చిన సలహా ఎంతో మార్పు తెచ్చిందని మృణాల్ తెలిపింది. నిన్ను నువ్వుగా అంగీకరించు. ఇతరుల మాటల కోసం మారాల్సిన అవసరం లేదు. ఒక పాత్ర కోసం అవసరమైతే మాత్రమే మారాలి అని అక్షయ్ చెప్పారని ఆ మాటలు తన జీవితాన్ని మార్చేశాయి అని.. అప్పటినుంచి తనకు నచ్చినట్టు, సంతోషంగా బ్రతుకుతున్నా అని తెలిపింది మృణాల్. ప్రస్తుతం మృణాల్ తెలుగుతో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. త్వరలోనే ఈ అమ్మడు తమిళ్ లోనూ ఎంట్రీ ఇవ్వనుందని తెలుస్తుంది.

బ్రేకప్ వార్తలపై

అనుపమ రియాక్షన్..!

గత కొన్ని వారాలుగా సోషల్ మీడియాలో జరుగుతున్న తన బ్రేకప్ రూమర్స్‌పై నటి అనుపమ పరమేశ్వరన్ ఎట్టకేలకు స్పందించింది. ఎవరి పేరునూ ప్రస్తావించకుండా, గడిచిన ఏడాది కాలం తన జీవితంలో ఎమోషనల్‌గా ఎంతో కష్టంగా గడిచిందని, ఒకానొక దశలో తనని తాను కోల్పోయినత పని అయిందని ఆమె తెలిపింది. తమిళ నటుడు ధ్రువ్ విక్రమ్‌తో కలిసి 'బైసన్ కాలమాడన్' చిత్రంలో నటించినప్పటి నుండి వీరిద్దరి ప్రేమాయణం గురించి, ఆ తర్వాత సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేసుకోవడం, భావోద్వేగపూరిత పోస్టుల గురించి రూమర్లు ఊపందుకున్నాయి. అయితే, తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ఈ రూమర్లను ఆమె నేరుగా ధృవీకరించనప్పటికీ, ఖండించకుండా కానీ చేయలేదు. గత ఏడాది ఎదురైన ప్రతికూల పరిస్థితులు తనకు తన స్వయం ప్రాధాన్యతను గుర్తుచేశాయని, ఇన్నాళ్లూ ఇతరుల కోసం బతికిన తాను ఇప్పుడు తన జీవితంపై పూర్తి నియంత్రణ తీసుకున్నానని అనుపమ పేర్కొంది. ప్రస్తుతం తాను ఎంతో ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నానని, గతాన్ని వదిలేసి ముందుకు సాగడంపైనే దృష్టి పెట్టానని స్పష్టం చేసింది. అలాగే, తన వ్యక్తిగత జీవితంలోని ప్రతి విషయాన్ని అందరికీ వివరించాల్సిన అవసరం లేదని, కొన్ని అనుభవాలు వ్యక్తిగతంగా ఉంటేనే మంచిదని ఆమె అభిప్రాయపడింది. ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో మళ్లీ కొత్త చర్చకు దారితీసినప్పటికీ, బ్రేకప్ రూమర్లపై ఆమె మాత్రం ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు.

తెలుగులో ఆ హీరో ఫుల్ హార్డ్ వర్కర్..

కామెడీ టైమింగ్ మాత్రం వేరే లెవల్ : ప్రభుదేవా

దక్షిణాది చిత్ర పరిశ్రమలో కొరియోగ్రాఫర్, నిర్మాత, దర్శకుడు, నటుడిగా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు ప్రభుదేవ. ఒకప్పుడు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించిన ఆయన.. ఇప్పుడు హిందీలో మూవీస్ చేస్తున్నారు. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తెలుగులో తనకు ఇష్టమైన హీరో గురించి చెప్పుకొచ్చారు. సౌత్ ఇండస్ట్రీలో నటుడిగా, దర్శకుడిగా, కొరియోగ్రాఫర్‌గా తనదైన ముద్రవేశారు ప్రభుదేవ. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు కీలకపాత్రలు పోషించారు. అలాగే అద్భుతమైన పాటలకు కొరియోగ్రఫీ అందించారు. అంతేకాకుండా సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించి దర్శకుడిగానూ సక్సెస్ అయ్యారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తనకు తెలుగులో ఇష్టమైన హీరో గురించి.. అలాగే ఆయన యాక్టింగ్, హార్డ్ వర్కింగ్, కామెడీ టైమింగ్

గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకు మెగాస్టార్ చిరంజీవి అంటే చాలా ఇష్టమని.. ఆయన కింగ్ ఆఫ్ హార్ట్ వర్కింగ్ అని అన్నారు. ఆ రోజుల్లో చిరంజీవి డ్యాన్సర్లలో అగ్రస్థానంలో ఉన్నారని.. ఆయన అలుపెరుగని కృషిని మరోసారి గుర్తు చేసుకున్నారు. ప్రభుదేవా మాట్లాడుతూ "చిరంజీవి సార్ నిజంగానే కింగ్ ఆఫ్ హార్ట్ వర్కింగ్. ఆయనకు అలుపే లేదు," అని ప్రభుదేవా అన్నారు. తనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ, "సాయంత్రం రిహార్సల్స్‌కి పిలిచి ఆయన డ్యాన్స్ చేస్తూ ఉండేవారు. నేను అలా కూర్చుని చూసేవాడిని. ఆయన ఇంట్లో దోశలు భయంకర ఫేమస్. ఆ దోశలు నన్ను తినిపెట్టి, ఆయన మళ్ళీ డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తూ ఉండేవారు. చిరంజీవి సార్ అంతటి అంకితభావంతో పనిచేసేవారు" అని వివరించారు. చిరంజీవికి స్టార్‌డమ్ రావడానికి, ప్రజల్లో విపరీత ఆదరణ పొందడానికి ఆయన పాటలు, ముఖ్యంగా వినూత్నమైన డ్యాన్స్ స్టెప్పులు ప్రధాన కారణం" అని అన్నారు. చిరంజీవి డ్యాన్స్‌లోనే కాకుండా, నటనలోనూ తనదైన ముద్ర వేశారని ప్రభుదేవా స్పష్టం చేశారు. "గురుజీవి సార్ కామెడీ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఒక కంప్లీట్ పాకేజ్ సార్. ఆయన నటన అద్భుతం. భావోద్వేగాలను పండించడంలో ఆయనకు సాటి లేరు. స్టైల్, డ్యాన్స్ - ఇలా అన్ని విభాగాల్లోనూ చిరంజీవి సంపూర్ణ కళాకారుడు" అని ప్రభుదేవా చెప్పుకొచ్చారు.

ఆగస్టు మొదలు..

జడల్ జమానా షురూ అంటూ పంచ్ కొట్టిన నాని!

న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో 'దసరా' వంటి భారీ విజయం తర్వాత వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ చిత్ర షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాతో మరోసారి నానిని రఫ్ అండ్ రగడ్ లుక్‌లో చూపించబోతున్నాడు శ్రీకాంత్ ఓదెల. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఇక ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను ఆగస్టు 6న రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించింది. తాజాగా ఈ సినిమా నుంచి నాని 'జడల' పాత్రకు సంబంధించి ఓ పవర్‌ఫుల్ స్టిల్ రిలీజ్ చేశారు. బాక్సింగ్ బ్యాగ్‌ను జడల్ సాలిడ్‌గా పంచ్ కొడుతున్న ఈ పిక్‌తో అభిమానుల్లో మరోసారి ఈ సినిమాపై అంచనాలు పెంచారు. ఇక ఈ సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా కీర్తి సురేష్ ఓ స్పెషల్ సాంగ్‌లో మెరవనుంది. రాఘవ్ జుయాల్, మోహన్ బాబు, సంపూర్ణేష్ బాబు తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్నారు.



వామ్మో.. ఏడాదికి ఏకంగా రూ.9.5 కోట్లా..

ఐపీఎల్‌లో అత్యధిక శాలరీ అందుకుంటున్న కోచ్ ఎవరు?

ప్రపంచంలోనే అత్యంత సంపన్న లీగ్ అయిన ఐపీఎల్‌లో ఆటగాళ్లతో సమానంగా ప్రధాన కోచ్‌లకు కూడా కళ్లు చెదిరే పారితోషికాలు అందుతున్నాయి. ప్రధానంగా ఆస్ట్రేలియా మాజీ దిగ్గజం రికీ పాంటింగ్, టీమిండియా మాజీ పేసర్ ఆశిష్ నెహ్రాలు భారీ వార్షిక ఆదాయంతో జాబితాలో అగ్రస్థానంలో నిలవడం అభిమానులను విస్మయానికి గురిచేస్తోంది. పంజాబ్ కింగ్స్ జట్టు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తున్న ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ ఏడాదికి సుమారు రూ.9.5 కోట్ల అర్థిస్తున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో ఆయన పూర్తిస్థాయి అంతర్జాతీయ ఆటగాడిగా ఉన్నప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.1.2 కోట్లుగా ఉండేది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా కూడా పాంటింగ్‌తో సమానంగా భారీ పారితోషికం అందుకుంటున్నారు. ప్రారంభంలో సాధారణ ఒప్పందంతో జట్టులో చేరినప్పటికీ, 2022లో టైటాన్స్‌కు ట్రోఫీ అందించిన తర్వాత ఆయన కాంట్రాక్ట్ విలువను యాజమాన్యం భారీగా పెంచింది.

ఇతర దిగ్గజాల ఆదాయ వివరాలు..

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ఏడాదికి సుమారు రూ.7.5 కోట్లు తీసుకునేవారు. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ కోచ్‌గా ప్రచారంలో నిలిచిన యువరాజ్ సింగ్ దాదాపు రూ.6 కోట్లకు పైగా వార్షిక వేతనం అందుకోనున్నట్లు తెలుస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా వ్యవహరించిన జహీర్ ఖాన్ రూ.5 కోట్లు, రాజస్థాన్ రాయల్స్‌లో పనిచేసిన రాహుల్ ద్రవిడ్ రూ.4.5 కోట్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు చెందిన ఆండీ ఫ్లవర్, జస్టిన్ లాంగర్‌లు చెరో రూ.4 కోట్లు సంపాదిస్తున్నారు.

జాతీయ జట్టు కంటే ఐపీఎల్ కోచింగే ఎందుకు ప్రాధాన్యం..?

దాదాపు రెండు నెలల పాటు సాగే ఈ మెగా లీగ్‌లో హ్యూహరచన, తుది జట్టు ఎంపికల విషయంలో కోచ్‌ల పాత్ర అత్యంత కీలకంగా మారింది. అంతేకాకుండా ఫ్రాంచైజీలు విదేశీ లీగ్‌లలో కూడా జట్లను కొనుగోలు చేస్తుండటంతో, ప్రధాన కోచ్‌ల బాధ్యత ఏదాది పొడవునా కొనసాగుతోంది. లీగ్ ఆరంభంలో విదేశీ కోచ్‌ల వేతనం రూ.1.5 కోట్ల నుంచి రూ.2 కోట్ల లోపే ఉండగా, మార్కెట్ పెరగడంతో ఇప్పుడు వారి విలువ నాలుగింతలకు పైగా పెరిగింది. భారీ ఆదాయంతో పాటు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుండటంతో మాజీ దిగ్గజాలు జాతీయ జట్ల కంటే ఐపీఎల్ వైపే మొగ్గు చూపుతున్నారు. రాబోయే కాలంలో ఈ కోచింగ్ ఫ్యాకేజీలు మరింత భారీ స్థాయికి చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మరో 8 రోజుల్లో ఆసియా కప్.. అప్పుడే మొదలైన ట్రోఫీ వివాదం..

యూఏఈ వేదికగా ఆగస్టు 28 నుంచి మహిళల ఆసియా కప్ 2026 ప్రారంభం కానుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. అయితే టీమ్ ఇండియా విజేతగా నిలిస్తే ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకుంటుందా లేదా అన్నది క్రీడావర్గాల్లో చర్చకు దారితీస్తోంది. గతేడాది అంటే 2025లో యూఏఈలోనే జరిగిన పురుషుల ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు మూడుసార్లు తలపడ్డాయి. అంతకుముందు ఇరు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల ప్రభావం ఆ మ్యాచ్‌లలో స్పష్టంగా కనిపించింది. ఫైనల్లో పాకిస్థాన్‌ను ఓడించి భారత పురుషుల జట్టు టైటిల్ గెలుచుకుంది. అయితే ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న పాకిస్థాన్ ప్రతినిధి మొహ్సిన్ నఖ్వీ చేతుల నుంచి ట్రోఫీని స్వీకరించేందుకు టీమ్ ఇండియా నిరాకరించింది. ఆ సమయంలో ట్రోఫీని నఖ్వీ తన వెంట హోటల్‌కు తీసుకెళ్లడం వివాదాస్పదమైంది. ఆ ట్రోఫీ ఇప్పటివరకు భారత జట్టుకు అందలేదనే విషయం టోర్నమెంట్ వర్గాల్లో ఇంకా సద్దుమణగలేదు.మహిళల టోర్నీలో 8 జట్లు.. భారత్ ఫేవరెట్.. తాజా మహిళల ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత మహిళా జట్టు ఫైనల్ చేరే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. హర్మన్‌ప్రీత్ సేన ట్రోఫీ సాధిస్తే బహుమతి ప్రదానోత్సవంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఆసక్తి నెలకొంది.

కుల్‌దీప్‌ను తుది జట్టు నుంచి

తప్పించొద్దు : పుజారా

శ్రీలంకపై తొలి టెస్టులో గెలిచి ఊపు మీదున్న భారత్.. కొలంబోలో జరిగే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి లంకను వైట్‌వాష్ చేయాలనే పట్టుదలతో ఉంది. అయితే, గాలెలో కొనసాగించిన మేనేజ్‌మెంట్ కాంబినేషన్‌ను కొలంబోలో కొనసాగించకపోవచ్చు. మంచిఫామ్‌లో ఉన్న మానవ్ సుతార్, జడేజాను తుది జట్టు నుంచి తప్పించే పరిస్థితి లేదు. తొలి టెస్టులో పెద్దగా ప్రభావం చూపని కుల్‌దీప్‌పైనే వేటు పడే అవకాశాలున్నాయి. గాలె మ్యాచ్‌లో అతడు 25 ఓవర్లు వేసి 103 పరుగులు ఇచ్చి ఒకే వికెట్ పడగొట్టాడు. కుల్‌దీప్‌ను తప్పించి ఆఫ్ స్పిన్నర్ సరాంశ్ జైన్‌కు అవకాశమివ్వాలని డిమాండ్లు వస్తున్నాయి. అయితే, ఈ కుల్‌దీప్ యాదవ్‌ను తుది జట్టు నుంచి తప్పించొద్దని భారత మాజీలు వెంకటేశ్ ప్రసాద్, చేతేశ్వర్ పుజారా టీమ్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ఇక రెండో టెస్టు ఈ నెల 23 నుంచి కొలంబోలో జరగనుంది.

"పేస్‌పై ఎంత బాగా తిరిగే అవకాశం ఉంటే కుల్‌దీప్

దానిని కచ్చితంగా సద్వినియోగం చేసుకుంటాడు. కానీ పిచ్ నుంచి అటువంటి సహకారం లభించకపోయినా సరే, వికెట్లు తీయగల సామర్థ్యం అతడికి ఉంది. కొన్నిసార్లు ఇలాంటి బౌలర్లపై సమ్మకం ఉంచడం అవసరం. పరిస్థితులు వారికి అనుకూలంగా లేనప్పుడు మీరు వారికి అండగా నిలవాలి. ఆ సమయంలోనే వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శనను రాబట్టడానికి ప్రయత్నించాలి. 'వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించగల సత్తా నీకే ఉంది' అనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ముఖ్యంగా స్లాట్ పిచ్‌లపై బౌలింగ్ చేసేటప్పుడు ఇలాంటి బౌలర్లు ఎంతో అవసరం. అటువంటి పిచ్‌లపై ఆ నైపుణ్యం చాలా కీలకం. కుల్‌దీప్ యాదవ్‌కు ఆ సామర్థ్యం ఉంది"

- పుజారా

"కుల్‌దీప్ విషయంలో జట్టు యాజమాన్యం, కెప్టెన్ స్పందించాలి. తుది జట్టు నుంచి తప్పించడోమని భరోసా కల్పించాలి. జట్టులో ఆఫ్ స్పిన్నర్‌గా సరాంశ్ జైన్ ఉన్నాడు. పైగా శ్రీలంక జట్టులో చాలా మంది ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. కొలంబో టెస్ట్ కోసం సరాంశ్ వైపు మొగ్గు చూపడం సులభమైన నిర్ణయమే కావచ్చు. కానీ నేనైతే కుల్‌దీప్ యాదవ్‌కు మరో అవకాశం ఇవ్వాలని చెబుతా. ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించనప్పుడు వారికి మద్దతుగా నిలిస్తే అది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తదుపరి మ్యాచ్‌లో బాగా ఆడతారు"

- వెంకటేశ్ ప్రసాద్

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
చిత్ర వారాలు
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
కిడ్స్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com